ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 07.03.2026 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఈనెల ఆఖరు నాటికి దేశం నక్సలిజం నుండి విముక్తి పొందుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా చెప్పారు.
2. ఎగుమతులపై దృష్టి కేంద్రీకరించి రసాయన రహిత, సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు.
3. **దేశంలో రక్షణ, అంతరిక్ష రంగాలలో అంకుర పరిశ్రమలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని వాణిజ్య పరిశ్రమల మంత్రి పియూష గోయల్ చెప్పారు.**
4. పశ్చిమాసియాలో ఉద్రిక్తత దృష్ట్యా నిన్న మన దేశం నుంచి 278 విమానసేవలు రద్దు చేశారు.
5. అల్ ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పురుషుల సింగిల్స్ విభాగంలో మన దేశానికి చెందిన లక్ష్య సేన్ సెమీ ఫైనల్స్ కి చేరుకున్నారు.

**REV. EVE AMIT SHAH ODISHA VISIT**:

ఈనెల ఆఖరు నాటికి దేశం నక్సలిజం నుండి విముక్తి పొందుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా చెప్పారు. ఒడిశాలోని కటక్‌లో జరిగిన సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (CISF) 57వ వ్యవస్థాపక దినోత్సవంలో ఆయన మాట్లాడుతూ... తిరుపతి నుండి పశుపతినాథ్ వరకు 'రెడ్ కారిడార్'ను విస్తరించాలన్న మావోయిస్టుల కలను భద్రతా దళాలు పూర్తిగా తుడిచిపెట్టేస్తాయని చెప్పారు. ఒడిశా, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో నక్సల్ వ్యతిరేక కార్యకలాపాల్లో సీఐఎస్ఎఫ్ పాత్రను ఆయన ప్రశంసించారు. దేశ పారిశ్రామిక మౌలిక సదుపాయాలను రక్షించడంలో సీఐఎస్ఎఫ్ కీలక పాత్ర పోషిస్తోందని, ప్రస్తుతం ఇది దేశ

వ్యాప్తంగా 70 విమానాశ్రయాలు 361 కీలక ప్రాంతాలకు భద్రత కల్పిస్తోందని తెలిపారు. అన్ని ఓడరేవుల భద్రతను కూడా సీఐఎస్ఎఫ్‌కు అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, డ్రోన్ భద్రతకు CISF ను నోడల్ ఏజెన్సీగా నియమించి దీని కోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.

NSD

**REV PM - WEBINAR AGRICULTURE**:

భారత ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయమే వెన్నెముక అని, దేశం జరుపుతున్న సుదీర్ఘ అభివృద్ధి ప్రయాణంలో ఇది ఒక వ్యూహాత్మక భాగమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. 'వ్యవసాయం గ్రామీణ పరివర్తన' అనే అంశంపై నిర్వహించిన బడ్జెట్ అనంతర వెబినార్‌లో వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ఆయన ప్రసంగించారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం నిరంతరం పలు చర్యలు తీసుకుంటోందని, ఈ ఏడాది కేంద్ర బడ్జెట్ వ్యవసాయ  గ్రామీణ మార్పులకు గట్టి ఊతాన్ని ఇస్తుందని ఆయన అన్నారు. ప్రస్తుతం భారతదేశం ఆహార ధాన్యాలు, పప్పుధాన్యాలు  నూనెగింజలను రికార్డు స్థాయిలో ఉత్పత్తి చేస్తోందని మోదీ చెప్పారు. ఎగుమతులపై దృష్టి సారించి రసాయన రహిత వ్యవసాయం సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించవలసిన అవసరం ఉందని, ఆయన నొక్కి చెప్పారు.

**బైట్ ... ప్రధానమంత్రి**

2026-27 కేంద్ర బడ్జెట్‌లో అధిక విలువ కలిగిన వ్యవసాయ ఉత్పత్తులపై ప్రభుత్వం దృష్టి సారించిందని, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద సుమారు పది కోట్ల మంది రైతులు 4 లక్షల కోట్ల రూపాయలకు పైగా పొందారని తెలిపారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన కింద ఇప్పటి వరకు 2 లక్షల కోట్ల రూపాయల క్లెయిమ్‌లు పరిష్కరించామని, ప్రభుత్వం సుమారు తొమ్మిది కోట్ల డిజిటల్ ఫార్మర్ ఐడీలను సృష్టించిందని ఆయన పేర్కొన్నారు.

NSD

**GOYAL-NDC**:

రక్షణ అంతరిక్ష రంగాలలో భారతదేశ స్టార్టప్ వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతోందని కేంద్ర వాణిజ్య  పరిశ్రమల శాఖ మంత్రి పీయుష్ గోయల్ స్పష్టం చేశారు. ఈ మార్పుకు దేశంలోని

MSMEలు కీలక చోదకశక్తిగా నిలుస్తున్నాయని, ఇవి భారతీయ ఆవిష్కరణలను అంతర్జాతీయ సప్లయ్ చెయిన్ లతో అనుసంధానిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. న్యూఢిల్లీలోని నేషనల్ డిఫెన్స్ కాలేజ్ 66వ కోహోర్ట్ సభ్యులను ఉద్దేశించి 'భారత తయారీ రంగాన్ని పెంచడం: ప్రభుత్వం విధానాల పాత్ర' అనే అంశంపై ఆయన ప్రసంగించారు. రక్షణ రంగంలో స్వయం సమృద్ధి సాధించడంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ అందించిన 'వేగం, నైపుణ్యం స్థాయి' అనే సూత్రం ప్రధాన పాత్ర పోషిస్తోందని ఆయన నొక్కి చెప్పారు. దీనితో పాటు, భారతదేశ స్వయం సమృద్ధి ప్రయాణాన్ని మరింత వేగవంతం చేసేందుకు సెమీకండక్టర్లు  క్లీన్ ఎనర్జీ వంటి రెండు వ్యూహాత్మక రంగాలపై కూడా మంత్రి దృష్టి సారించారు.

NSD

**DR S JAISHANKAR**

భారత విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ న్యూఢిల్లీలో జరిగిన రైసినా డైలాగ్ 2026 సందర్భంగా పలు దేశాల నాయకులతో సమావేశమయ్యారు. శ్రీలంక, భూటాన్, మారిషస్, కెన్యా, మాల్టా, సీషెల్స్, రువాండా దేశాల విదేశాంగ మంత్రులతో ఆయన ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

NSD

**GOVT-NEWS CHANNEL TRP**:

వార్తా ఛానెళ్ల టెలివిజన్ రేటింగ్ పాయింట్ల (TRP) నివేదికలను నాలుగు వారాల పాటు తక్షణమే నిలిపివేయాలని బ్రాడ్‌కాస్ట్ ఆడియన్స్ రీసెర్చ్ కౌన్సిల్ (BARC)ను ప్రభుత్వం ఆదేశించింది. ప్రస్తుతం కొనసాగుతున్న ఇజ్రాయెల్-ఇరాన్ వివాదం నేపథ్యంలో కొన్ని టీవీ న్యూస్ ఛానెళ్లు అనవసరమైన సంచలనం ఊహాజనిత కథనాలను ప్రసారం చేస్తున్నాయని సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఈ ఆదేశాల్లో పేర్కొంది. ఇటువంటి కవరేజీ సాధారణ ప్రజలలో, ముఖ్యంగా ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న వారి స్నేహితులు కుటుంబ సభ్యులలో భయాందోళనలను సృష్టించే అవకాశం ఉందని మంత్రిత్వ శాఖ తెలిపింది. 4 వారాల పాటు లేదా తదుపరి ఆదేశాలు వచ్చే వరకు TRP పై నిషేధం అమలులో ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది.

NSD

**RAJNATH - SELF RELIANCE**:

ప్రస్తుత అనిశ్చిత కాలంలో మన ఉనికిని చాటుకోవడానికి సిద్ధంగా ఉండటానికి స్వయం సమృద్ధి ఒక్కటే మార్గమని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. కోల్‌కతాలో 'సాగర్ సంకల్ప్' రక్షణ సముద్ర చర్చా కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం నిన్న ఆయన మాట్లాడుతూ... ప్రస్తుత ప్రపంచ పరిస్థితులు సరఫరా గొలుసుల పునర్వ్యవస్థీకరణకు సముద్ర కార్యకలాపాల పెరుగుదలకు దారితీశాయని చెప్పారు. ప్రతి రంగంలోనూ స్వయం సమృద్ధి సాధించాలన్న ప్రభుత్వ సంకల్పాన్ని ఆయన పునరుద్ఘాటించారు. దేశీయ రక్షణ ఉత్పత్తి 2024-25లో రికార్డు స్థాయిలో ఒక లక్షా 50 వేల కోట్ల రూపాయలను దాటిందని, రక్షణ ఎగుమతులు కూడా 24 వేల కోట్ల రూపాయల గరిష్ట స్థాయికి చేరుకున్నాయని ఆయన వెల్లడించారు.

NSD

**LS-SPEAKER DISCUSSION**:

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను పదవి నుంచి తొలగించాలని కోరుతూ దాఖలైన తీర్మానంపై ఈ సోమవారం సభ చర్చ చేపట్టనుంది. బడ్జెట్ సమావేశాల రెండో విడత ఈ నెల 9వ తేదీన ప్రారంభం కానుంది. గత నెలలో జరిగిన బడ్జెట్ సమావేశాల మొదటి విడతలో, స్పీకర్ పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ ప్రతిపక్షాలు లోక్‌సభ సెక్రటరీ జనరల్‌కు అవిశ్వాస నోటీసును అందజేశాయి. కాంగ్రెస్, సమాజ్ వాదీ పార్టీ, డీఎంకే, లెఫ్ట్  ఇతర పార్టీలకు చెందిన 118 మంది ఎంపీలు ఈ నోటీసుపై సంతకం చేశారు. కాంగ్రెస్ సభ్యులు మహమ్మద్ జావేద్, కె సురేష్, మల్లు రవి ఈ నోటీసును ప్రవేశపెట్టనున్నారు. ఈ తీర్మానం చర్చకు వచ్చినప్పుడు ఓం బిర్లా సభా కార్యక్రమాలకు అధ్యక్షత వహించరు.

NSD

**RAILWAYS-ELECTRIFICATION**:

భారతీయ రైల్వే గత దశాబ్ద కాలంగా మిషన్ మోడ్‌లో తన నెట్‌వర్క్ విద్యుదీకరణను చేపట్టింది, దీనివల్ల దిగుమతి చేసుకున్న డీజిల్ పై ఆధారపడటం గణనీయంగా తగ్గింది. ఫలితంగా, ప్రస్తుతం 99.4 శాతం బ్రాడ్ గేజ్ రైల్వే నెట్‌వర్క్ విద్యుదీకరించబడింది, ఇది ప్రపంచంలోనే అతిపెద్ద మౌలిక

సదుపాయాల మార్పులలో ఒకటిగా నిలిచింది. రైల్వే నెట్‌వర్క్‌లో విద్యుదీకరణ వాటా పెరగడంతో, దేశీయంగా ఉత్పత్తి అయ్యే విద్యుత్తుపై ఎక్కువ ఆధారపడగలుగుతున్నామని రైల్వే మంత్రిత్వ శాఖ తెలిపింది.

NSD

**PREZ-WEST BENGAL**:

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్‌లో ఒకరోజు పర్యటనలో భాగంగా పర్యటించనున్నారు. తన పర్యటనలో భాగంగా అంతర్జాతీయ సంతాల్ కౌన్సిల్ నిర్వహిస్తున్న 9వ అంతర్జాతీయ సంతాల్ సమ్మేళనానికి ఆమె హాజరవుతారు.

NSD

**FLIGHTS-CANCEL CONFLICT**:

పశ్చిమ ఆసియాలో చోటుచేసుకుంటున్న పరిణామాలు ఫలితంగా విధించిన గగనతల ఆంక్షల కారణంగా నిన్న భారతీయ దేశీయ విమానయాన సంస్థలు నిర్వహించాల్సిన మొత్తం 278 విమానాలు రద్దయ్యాయి. అనేక రంగాల్లో విమాన కార్యకలాపాలపై ప్రభావం పడిందని పౌర విమానయాన మంత్రిత్వ శాఖ తెలిపింది.

NSD

**BADMINTON**

ఆల్ ఇంగ్లాండ్ ఓపెన్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్స్ పోటీలో పురుషుల సింగిల్స్ లో మన దేశానికి చెందిన  లక్ష్యాసేన్ సెమీ ఫైనల్స్ కి చేరుకున్నారు. క్వార్టర్ ఫినల్స్ లో లక్ష్యా చైనాకు చెందిన లీ షిఫెంగ్ ను ఓడించారు. ప్రపంచ నంబర్ 12 క్రీడాకారుడు లక్ష్యాసేన్ సెమీ ఫైనల్స్ లో కెనడా కు చెందిన  విక్టర్ లాయి తో తలపడతారు.

NSD

**GAURAV::HC** **EP-I**

**06.03.2026**

**REV. EVE AMIT SHAH ODISHA VISIT**

Union Home Minister Amit Shah today said India will be free from Naxalism by the end of this month. Addressing the 57th Raising Day ceremony of the Central Industrial Security Force (CISF) in Cuttack of Odisha, Mr Shah said security forces will completely dismantle the Maoists' dream of a Red Corridor stretching from Tirupati to Pashupatinath. He praised the

contribution of CISF in anti-Naxal operations in states like Odisha, Chhattisgarh and Telangana. The Union Home Minister said CISF plays a crucial role in safeguarding the country's industrial infrastructure and currently provides security to 70 airports and 361 vital installations across the country. He added that the government has decided to entrust the security of all ports to the CISF. Mr Shah also said CISF has been made the nodal agency for drone security and a separate vertical will be created for this purpose.
In a separate event, the Home Minister inaugurated a new sulphuric acid plant at the premises of Indian Farmers Fertiliser Cooperative (IFFCO) Limited in Paradip of Odisha. The plant has been set up at an estimated cost of 750 crore rupees. Addressing the gathering on the occasion, Mr Shah said Odisha is moving steadily on the path of development and will witness growth similar to Gujarat in the coming years. He highlighted the success of the cooperative movement in India, noting that IFFCO, owned by nearly five crore farmers, plays a crucial role in supporting the country's agricultural sector. The new sulphuric acid plant will have the capacity to produce 2000 tonnes of sulphuric acid per day. It is expected to boost industrial output while improving environmental efficiency. The plant is also likely to reduce imports of nearly six lakh metric tonnes of sulphuric acid, helping save valuable foreign exchange.

**<><>Prakash Dash, Bhubaneswar, MAIL, 1759 HRS**

**REV PM - WEBINAR AGRICULTURE**:

Prime Minister Narendra Modi has stressed the need for full utilization of India's diverse climate conditions to increase productivity and export strength. Mr Modi also emphasized on scaling up high-value crop produce to make the country's agriculture products globally competitive. The Prime Minister was addressing a Post Budget Webinar on the theme Agriculture and Rural Transformation through video conferencing yesterday. He said, Union Budget 2026-27 has also focussed on high-value agriculture, including cashew, cocoa, sandalwood, adding that the National Mission on Edible Oil and Pulses and the National Mission on Natural Farming are all strengthening the agriculture sector.

**[S/B-PM STRENTHAN AGRI. SECTOR - 32 SECS]**

On the fisheries sector, Mr Modi said, India is the world's second-largest fish producer. He highlighted that while approximately 4.5 lakh tonnes of fish are currently produced in various reservoirs and ponds,

there exists a potential for an additional 20 lakh tonnes of production.

The Prime Minister also spoke on the technology culture in agriculture, referencing e-NAM and the development of digital public infrastructure. He noted the creation of Kisan IDs and digital land surveys as transformative steps. Mr Modi highlighted that the government has successfully achieved the target of creating three crore Lakhpati Didis and the country has set a target to add another three crore Lakhpati.

**SWATI** **MP-I**
**07-03-2026**

**GOYAL-NDC**

Commerce and Industry Minister Piyush Goyal highlighted the rapid rise of India's startup ecosystem in the defence and space sectors. The Minister stressed that this transformation is being powered by the country's MSMEs, which are integrating Indian innovation into global supply chains. Mr Goyal was addressing participants of the 66th cohort of the National Defence College in New Delhi on the theme 'Boosting India's Manufacturing Sector: Role of Government and Policy'. He emphasised Prime Minister Narendra Modi's mantra of speed, skill, and scale as a key driver of India's success in self-reliance within the defence sector. Mr Goyal also focused on two strategic sectors of semiconductors and clean energy to further drive India's self-reliance journey.

<><><>**CB/AMAN/0439 HRS**

**JAISHANKAR - RAISINA DIALOGUE 2026**

External Affairs Minister Dr S Jaishankar met leaders of various countries on the sidelines of Raisina Dialogue 2026 in New Delhi. Dr Jaishankar held bilateral talks with his counterparts from Sri Lanka, Bhutan, Mauritus, Kenya, Malta, Seychelles and Rwanda. In a social media post, Dr Jaishankar informed that during his meeting with Foreign Minister of Sri Lanka, Vijitha Herath, the two leaders held a warm discussion on their bilateral ties and regional situation. He asserted that Vision MAHASAGAR and Neighbourhood First continue to guide their endeavours.

BISHAL DP-I
06.03.2026

**RAJNATH - SELF RELIANCE**

Defence Minister Rajnath Singh today said that self-reliance is the only way to stay relevant and ready in the present era of uncertainty. Mr Singh said this after inaugurating Sagar Sankalp - Reclaiming India's Maritime Glory, a defence and maritime dialogue in Kolkata, West Bengal. He emphasised that the current global situation has led to the realignment of supply chains, formation of new equations, and constant rise in maritime activities. The Minister reaffirmed the Government's resolve of attaining self-reliance in every field.

(**Byte - Rajnath Singh)**

The Minister pointed out that the Government's efforts are yielding positive results as, the domestic defence production surpassed a record figure of one lakh 50 thousand crore rupees in 2024-25. He said, the defence exports has also touched an all-time high of 24 thousand crore rupees.

<><>DIPENDRRA/1327

**SWATI** **MP-I**

**07-03-2026**

**LS-SPEAKER DISCUSSION**

The Lok Sabha is scheduled to take up a resolution seeking removal of Speaker Om Birla on Monday. Second leg of the Budget Session will begin from 9th of this month.

During the first leg of the Budget Session last month, Opposition had submitted a no-confidence notice to the Secretary General of the Lok Sabha, seeking the removal of the Speaker, accusing him of acting in a partisan manner. It was signed by 118 MPs including Members from Congress, Samajwadi Party, DMK, Left and others.

The notice will be moved by three Congress members, Mohamed Jawed, K Suresh and Mallu Ravi. If the motion is taken up, Mr Birla will not preside over the proceedings. Instead, he will sit among members while the House debates the resolution.

Meanwhile, the BJP and the Congress have issued a three-line whip to their Lok Sabha MPs, directing them to be present in the House from 9th to 10th March. <><><>

**CB/ANUPAM/ANAND/0456**

**SWATI** **MP-I**

**07-03-2026**

**RAILWAYS-ELECTRIFICATION**

Indian Railways has undertaken electrification of its network in mission mode over the last decade, significantly reducing its dependence on imported diesel. As a result, 99.4 percent of the Broad Gauge railway network has now been electrified, marking one of the largest infrastructure transitions in the world. Ministry of Railways has said that with a growing share of the railway network now electrified, it is able to rely more on domestically generated electricity, improving energy security and reducing exposure to volatility in global oil markets. The Ministry said, this transformation has become particularly important in the current global context, where geopolitical tensions in West Asia may threaten crude oil supply chains. Indian Railways saved 178 crore litres of diesel in 2024-25 compared to 2016-17, representing a 62 percent reduction in diesel usage. It added that at present, the bulk of India's train operations run on electric traction, powered through a diversified electricity mix that includes coal, hydro, solar, and other renewable sources. The Ministry added that the near-complete electrification of the railway network is not just an infrastructure milestone, but also a strategic national preparedness measure-strengthening India's energy independence and ensuring uninterrupted mobility for passengers and freight during global crises. During 2024-25, Indian Railways spent 32 thousand 378 crore rupees on total energy consumption for traction, largely on electricity rather than diesel. The Ministry said that the shift towards electric traction has therefore helped stabilise long-term energy costs while enhancing resilience against volatile global oil prices. <><><>

**CB/ANAND/0453 HRS**

**SWATI** **MP-I**

**07.03.2026**

**PREZ-WEST BENGAL**

President Droupadi Murmu will be on a day-long visit to Darjeeling in West Bengal today. During her visit, the President will grace the 9th International Santal Conference, being organised by the International Santal Council. <><><>

CB/DIPENDRA/0450

**SWATI** **MP-I**

**07-03-2026**

**FLIGHTS-CANCEL CONFLICT**

A total of 278 flights scheduled to be operated by Indian domestic carriers yesterday were cancelled due to the ongoing developments in West Asia and the resulting airspace restrictions. The Ministry of Civil Aviation said, flight operations have been impacted across several sectors. In a social media post, the Ministry said that passenger movement data for 5th of this month showed that a total of 40 inbound flights operated by Indian carriers arrived in India from the West Asia region, carrying more than 7 thousand two hundred passengers, taking the cumulative passenger arrivals, to over 14 thousand nine hundred.

To ensure timely passenger assistance during this period, a dedicated Passenger Assistance Control Room (PACR) is functioning 24×7, coordinating closely with airlines and other stakeholders. So far, more than one thousand eight hundered passenger grievances have been addressed through AirSewa, social media platforms and helpline calls. The Ministry further said that Passengers are advised to keep a close watch on the latest flight updates and remain attentive to communication shared by their respective airlines through registered contact details.

<><><>**CB/AMAN/0504 HRS**

**SWATI MP-I 07-03-2026**

**GOVT-NEWS CHANNEL TRP**

The Government has directed the Broadcast Audience Research Council (BARC) to immediately suspend the reporting of television rating points for news TV channels for four weeks. According to the directive, Ministry of Information and Broadcasting said, some TV news channels are displaying unwarranted sensationalism and speculative content amid the ongoing Israel-Iran conflict. The Ministry said, such coverage can potentially create panic among the general public, especially people with friends and family in the affected areas or those living there. The directives said, the suspension would remain in force for four weeks or until further directions, whichever is earlier. <><><>**CB/AMAN/0458 HRS**

**BADMINTON**

In Badminton, Lakshya Sen has stormed into the Men's Singles semi-finals of the prestigious All England Open Championships in Birmingham. Lakshya

defeated China’s Li Shifeng 21-13, 21-16 in the quarterfinal last night. The World number 12 Lakshya will face Canada’s Victor Lai in the last four clash today.